RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 2 సంచిక : 239 గురువారం జూన్ 26 2025, పేజీలు - 4 వేల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

## పెయింటింగ్ కాంపిటీషన్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ టౌన్ ఏసీపీ ఖానా పురం హవేలి పోలీస్ స్టేషన్ ఖమ్మం అంతర్జాతీయ మాదక ద్రవ్యం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కారించుకొని బుధవారం ఖానాపురం హవేలీ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్ ఎఫ్ ఎస్ స్కూల్ విద్యార్థులకు పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించారు.ముఖ్యతిదిగా కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ ఏసీపీ రమణమూర్తి మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వాడకంతో





కలిగే నష్టాలపై వివరించారు. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించే లక్ష్యంలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలని సూచించారు.మత్తు పదార్థాలు అలవాటుపడి యువత మేధాశక్తిని వృథా చేసుకోవద్దని, డ్రగ్స్ ఒకసారి వాడినా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని, డ్రగ్స్ వినియోగాన్ని యూత్ సోషల్ స్టేటస్, ఫ్యాషన్గా ఎంచుకోవడం దురదృష్టకారమని అన్నారు. దీనిద్వారా విలువైన జీవితాలు నష్టపోతారని గ్రహించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు చెప్పిన సూచనలు పాటిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. డ్రగ్స్ తీసుకుంటున్నా, విక్రయిస్తున్నా పోలీసులకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ ,స్కూల్ ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరంలో ఎమ్మెల్యే






మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్:ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షుడు సంభు పాండు గుప్త ఆధ్వర్యంలో ఐవిఎఫ్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి .ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల కన్న రక్తదానం గొప్పది అని ఆయన అన్నారు.రక్తదానం చేయటం నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని దానం చేసినట్లే అని రక్తదానం చేద్దాం మానవత్వాన్ని చాటుకుందాం అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సన్మానం

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసర:మేడ్చల్ జిల్లా కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ గా ఎన్. వెంకట్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. వెంకట్ రెడ్డిని సన్మానిస్తున్న బదిలీ అయిన కమిషనర్ నాగమణి. అనంతరం స్థానిక నాయకులు కమిషనర్ వెంకటరెడ్డిని పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దమ్మాయిగూడ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.



-దమ్మాయిగూడ కమిషనర్ గా ఎన్. వెంకట్ రెడ్డి

## యువత కు అవగాహన

మనప్రజాప్రతినిది//చేగుంట: చేగుంట ప్రభుత్వ పాఠశాలలో మత్తు, పదార్థాల పట్ల విద్యార్థులకు,అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా చేగుంట ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి, మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవి ఏ విధంగా అమ్మబడుతాయి, ఏ విధంగా కనబడతాయి, వాటిని ఎలా



గుర్తించాలో, అనే విషయాలను విద్యార్థులకు తెలియజేశారు, చిన్నతనంలోనే మారక ద్రవ్యాల గురించి తెలుసుకోవడం వలన మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకోవచ్చు అని అన్నారు. ఒకసారి మత్తు పదార్థాలు అలవాటు పడితే, అనేక రకాల సమస్యలు,ఎదుర్కోవాల్సి వస్తుందని, వాటికి అలవాటు పడి, అప్పులపాలై, ప్రాణాలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, విద్యార్థులు వాటి పట్ల అవగాహన కలిగి, ఆన్లైన్ బెట్టింగ్ కూ దూరంగా ఉండాలని, మీ తల్లిదండ్రులకు కూడా ఇటువంటి అలవాట్లకు దూరంగా ఉండేటట్లు చూడాలని, సైబర్ నేరాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట మండల విద్యాధికారి నీరజ,చేగుంట ఎస్సై 2 బిక్య నాయక్, రఘుపతి,రాజేశ్వర్,సుధాకర్ రెడ్డి, శారద, చల్లా లక్ష్మణ్, మనోహర్ రావు, రావుల వెంకటేష్, రేఖ, సురేందర్, రాధా, రమ,రమాదేవి, సరస్వతి, భవాని,శ్రీవాణి, ఉమా, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అండగా

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ ఉప్పల్: మేడ్చల్ మల్కాజిరి పార్లమెంట్ పరిధిలోని ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతపూర్ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.రామంతపూర్ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి




పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 26 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి. తెలియజేశారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలుగా అండగా ఉంటా ఎమ్మెల్యే

మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా:తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.బుధవారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఐజి కాలనీ మరియు విద్యా మారుతి నగర్ లో పర్యటించారు.కాలనీ లో ప్రధాన సమస్యలు డ్రైనేజీ మరియు రోడ్లు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.పార్కు ల అభివృద్ధికి అలాగే విద్యా మారుతి నగర్ లో వాటర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా చర్లపల్లి డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భారత దేశ మానవ అంతరిక్ష యానం లో ముందడుగు



మనప్రజాప్రతినిధి/రాజన్నజిల్లా:భారతదేశానికి చెందిన శుభాన్షు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములతో కలిసి ఆక్సియం-4 మిషన్ 28 గంటల ప్రయాణాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమాన్ని కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించారు. సైన్స్ ఉపాధ్యాయులు కార్యక్రమ వివరాలు వివరిస్తూ, విద్యార్థుల్లో శాస్త్రీయ వైఖరులు పెంచేలా అవగాహన కల్పించారు. అనేక వాయిదాల తర్వాత, భారత వ్యోమగామి గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంకి యాక్సియమ్-4 మిషన్ (యాక్స్-4) బుధవారం (జూన్ 25, 2025) ఫ్లోరిడాలోని నాసా యొక్క కెన్నెడీ అంతరిక్ష కేంద్రం నుండి ప్రారంభించబడింది. మిషన్ నుండి తన మొదటి సందేశంలో, శుభాంషు శుక్లా ఇది తన ప్రయాణం ప్రారంభం కాదని, భారతదేశ మానవ అంతరిక్ష కార్యక్రమం ప్రారంభం అని అన్నారు."నా ప్రియమైన దేశస్థులారా, ఎంత గొప్ప ప్రయాణం. 40 సంవత్సరాల తర్వాత మనం మళ్ళీ అంతరిక్షానికి చేరుకున్నాము మరియు ఇది అద్భుతమైన ప్రయాణం. నా భుజాలపై నా త్రివర్ణ పతాకం ఉంది, అది నేను ఒంటరిగా లేనని మరియు మీరందరూ నాతో ఉన్నారని చెబుతోంది, "అని ఆయన అన్నారు. ఇది నా ప్రయాణ ప్రారంభం కాదు, భారతదేశ మానవ అంతరిక్ష కార్యక్రమం ప్రారంభం. నా దేశస్థులు ఈ ప్రయాణంలో భాగం కావాలని నేను కోరుకుంటున్నాను, మనం కలిసి భారతదేశ మానవ అంతరిక్ష కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం. జై హింద్ జై భారత్, "అని ఆయన అన్నారు. మిషన్ పైలట్ అయిన గ్రూప్ కెప్టెన్ శుక్లా, ఇతర నలుగురు సిబ్బందితో కలిసి అమెరికాకు చెందిన కమాండర్ పెగ్గీ విట్సన్, పోలాండ్‌కు చెందిన మిషన్ స్పెషలిస్ట్ స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నివ్స్కీ మరియు హంగేరీకి చెందిన మిషన్ స్పెషలిస్ట్ టిబోర్ కాపు ఫాల్కన్ 9 రాకెట్‌పై ప్రయోగించిన తర్వాత స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో కి 28 గంటల ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ మోతీలాల్ సైన్స్ ఉపాధ్యాయులు పాకాల శంకర్ గౌడ్,కోల సరిత,ఆకుల శ్రీహరి, స్టాఫ్ సెక్రటరీ కుమ్మరి మల్లేశం మరియు దేవత ప్రభాకర్, సమ్మయ్య, శ్రీనివాస రెడ్డి,రాములు,సంతోష్ రెడ్డి,సూర్య కల,రజిత మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లు పత్రాలు పంపిణీ



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్: మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు ఇవ్వడానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత గారి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ విచ్చేసి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ గార్లతో,పాటు మాజీ కార్పొరేటర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు అందజేశారు. ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రెష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుగుతున్నాయని,మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నాం. బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు,గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష25 వేలు,స్లాబ్ పూర్తయిన తర్వాత 1లక్ష75 వేలు,మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మన నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని,పలు ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని,మిగతా ఇండ్లను కూడా త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు,పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఇండ్లు రాలేవని,ఇది నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఎవరు ఉన్న వారందరికీ ఇండ్లు కేటాయించడానికి కృషి చేస్తామని తెలిపారు.



# నేరేడుచర్ల మండలంలో ఎమ్మార్పీఎస్ కమిటీ కి ప్రజాదరణ




మనప్రజాప్రతినిధి//హుజూర్ నగర్:హుజూర్ నగర్ నియోజకవర్గం నేరేడుచర్ల మండల కేంద్రంలో, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికిదముఖ్యఅతిథిగా,బచ్చలకారి వెంకటేశ్వర్లు మాదిగ ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్, సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ చింత వినయ్ బాబు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఏపూరి రాజు మాదిగ ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ , ఎమ్మెస్ ఎఫ్ నియోజకవర్గ ఇన్చార్జి, నేరేడుచర్ల మండల ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మాదిగ వహించారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు సూర్యాపేట జిల్లాలో ఉన్నటువంటి ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసుకోవడంతో పాటు, గద్దెలు లేని చోట గద్దెలను ఏర్పాటు చేసుకోవాలని తెలుపుతూ జులై 7న జరిగే 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పెద్ద ఎత్తున మాదిగ వాడలలో జరుపుకోవాలని పిలుపునిస్తూ భవిష్యత్తులో కృష్ణ మాదిగ గారు తీసుకునే నిర్ణయానికి మనమంతా ఏకం కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేరేడుచర్ల మండల అధ్యక్షులు యడవెల్లి అరుణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ ఎఫ్ పాలకిడు మండల ఇన్చార్జి , ఇంజమూరి మల్లయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి మొలుగురి రాజు మాదిగ మండల ఉపాధ్యక్షుడు పల్లె సల్మాన్ రాజ్ ఇంజామూరి పున్నయ్య గ్రామ అధ్యక్షులు మిడతపల్లి శ్రీను మాతంగి సతీష్ పల్లె విజయ్ కుమార్ ఆరే శ్రీకాంత్ నాగేష్ సైదులు గోవర్ధన్ వెంకటేశు శ్రీను శ్రీనివాసు అంజి నాగరాజు సుధాకర్ సోమేశు సూర్య ఉదయ్ గౌతమ్ మధు సిద్దు పాల్గొన్నారు

# రైతుబాంధవుడు సీఎం రేవంత్ రెడ్డి

**-పెదింటి కలను నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదే.**

**-అర్హులందరికీ ప్రభుత్వం ఇండ్లు ఇస్తుంది. ప్రతిపక్షాలు ఈ విషయంపై రాద్ధాంతం చేయద్దు**

**-ఎర్రబోలు రాజారెడ్డి సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ సెక్రెటరీ**



మనప్రజాప్రతినిధి//సిద్ది పేటజిల్లా:ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలు అపోహలు వీడాలని, రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు బురద జల్లే కార్య క్రమాన్ని మానుకోవాలని ఎర్రబోలు రాజారెడ్డి హితవు పలికారు. ప్రతిపక్షాలు కావాలనే రాష్ట్ర ప్రభుత్వం పై బురదజల్లే ప్రక్రియ చేస్తుందని, అర్హులైన అందరికీ కచ్చితంగా ఇందిరమ్మ ఇల్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను విడతల వారీగా ప్రభు త్వం అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇటీవల అందిస్తున్న సన్న బియ్యం తెలంగాణ ప్రజలకు వరం అన్నారు..రైతుబాంధవుడు రేవంతన్న 9 రోజుల్లో 9000 కోట్లు రికార్డు స్థాయిలో రైతు భరోసా నిధులు జమ 70 లక్షల మంది రైతన్నలకు భరోసా రైతులు రాజును చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఇది ప్రజా ప్రభుత్వం ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం అని అన్నారు.

# మాదక ద్రవ్యాల పై అవగాహన

మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణకై అవగాహనా వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ పోలీసుల ఆధ్వర్యంలో వేపలగడ్డ నందు గల ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు. విద్యార్థులదృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు. గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానిని అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో



తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము,సుజాత నగర్ ఎస్సై రమాదేవి మరియు కళాశాల ఛైర్మన్ అరికెల భాస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల



మనప్రజాప్రతినిధి//చేర్యాల: జనగామ నియోజకవర్గం తరిగొప్పుల మండల కేంద్రంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు పోసే కార్యక్రమంలో పేద ప్రజల కళ్ళల్లో ఆనందం చూసి ఓర్వలేక నిందలు వేస్తున్న ప్రతిపక్ష నాయకులు,జనగామ డిసిసి అధ్యక్షులు మరియు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో మాన్సింగ్ తండా గ్రామ శాఖ అధ్యక్షులు లకవత్ రవి అధ్యక్షన ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేయడం జరిగినది,ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల అధ్యక్షులు వగలబోయిన యాదగిరి గౌడ్, జనగామ జిల్లా జనరల్ సెక్రెటరీ బృంగి శివకుమార్, తరిగొప్పుల మండల ఉపాధ్యక్షులు సిరిగిరి దాసు, తరిగొప్పుల మండల జనరల్ సెక్రెటరీ పింగిలి ఇంద్రారెడ్డి, తరిగొప్పుల మండల అధ్యక్షులు ఎరవెల్లి పోచయ్య, తరిగొప్పుల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అర్జుల అరుణ్ రెడ్డి, తరిగొప్పుల మండల కార్యదర్శి కత్తుల కొమురయ్య,, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమర్జెన్సీ ప్రకటించి నేటికి యాభై ఏళ్లు

**-సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి**



మనప్రజాప్రతినిధి//చేర్యాల: జనగామ నియోజకవర్గంలో చేర్యాల పట్టణ కేంద్రంలోని స్థానిక సిపిఎం కార్యాలయంలో నాడు కాంగ్రెస్ ఎమర్జెన్సీ ప్రకటిస్తే నేడు అధికారంలో ఉన్న బీజేపీ అప్రకటిత ఎమర్జెన్సీ విధిస్తుందని సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ఆరోపించారు.ఎమర్జెన్సీ విధించి నేటికి యాభై ఏండ్లు పూర్తి అయిన సందర్భంగా సిపిఎం కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ 1975 జూన్ ఇరవై ఆనాటి కాంగ్రెస్ పార్టీ దేశంలో ఎమర్జెన్సీ ని ప్రకటించి నేటికీ యాభై సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో ఆనాటి భయానక పరిస్థితులను మరోసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.ఎమర్జెన్సీ విధించినప్పుడు ప్రజాస్వామిక హక్కులను కాలరాసిందని, కార్మిక సంఘాల నాయకులను జైళ్ళలో పెట్టి నిర్బంధించారన్నారు. సమ్మెలు చేయొద్దంటూ హుకుంజారిచేసిందని,ప్రతిపక్ష పార్టీల నాయకులను జైళ్లలో పెట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు పెద్దఎత్తున తిరుగుబాటు చేసి కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి నాడు జరిగిన ఎన్నికల్లో ఓడించారని గుర్తు చేశారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ ఆటవిక పాలనును కొనసాగిస్తుందన్నారు. మతోన్మాద రాజకీయాలను నడుపుతూ సామాజిక న్యాయానికి బిన్నంగా అసమానతలను పెంచి పోషిస్తుందని మండిపడ్డారు.జర్నలిస్టులను, విద్యార్థి నాయకులను జైళ్ళలో పెట్టి ఉపా చట్టం కింద నిర్బంధించారని వివరించారు. ప్రతి పక్ష నాయకుల మీద రాజ్యాంగ సంస్థలను ఉపయోగించి అక్రమ కేసులను బనాయించి జైళ్లపాలు చేయడం వంటి ఆ ప్రజాస్వామిక చర్యలను కొనసాగిస్తుందని విమర్శించారు. ఆనాడు కాంగ్రెస్ ఎమర్జెన్సీ ని ప్రకటిస్తే ఆర్ ఎస్ ఎస్ నాయకులు ఇందిరాగాంధీకి మద్దతునిచ్చారని గుర్తు చేశారు.హిట్లర్ వారసత్వంతో కూడిన బీజేపీ ప్రజాఉద్యమాలను అణిచివేస్తుందని విమర్శించారు.కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా మతోన్మాద భావాలతో మతోన్మాద రాజకీయాలను కొనసాగిస్తుందని తెలిపారు. ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా ఎలాగైతే పోరాటం చేశారో ఈ రోజు అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగిస్తున్న బీజేపీ నియంతృత్వ నయా పాసిస్టు విదానాలకు వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా సీపీఐ(ఎం) నాయకులు పోరాటాలు చేశారని అందులో తమ విలువైన ప్రాణాలను పోగొట్టుకున్నారని తెలిపారు. ఈ నయా పాసిస్టు విధానాలు అవలంబిస్తున్న బీజేపీ కి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట మావో, మండల కార్యదర్శి బండకింది అరుణ్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ళబండి నాగరాజు, మండల నాయకురాలు గోగురి చేంద్రకళ, శాఖ కార్యదర్శి ఇప్పకాయల శోభ, బవాండ్ల పల్లి రమ,పోలోజు శ్రీహరి,ఆముదాల నర్సిరెడ్డి,బోయిని మల్లేశం,రాళ్లబండి చందు,మేర్గోజు సత్యనారాయణ,ముస్త్యాల ప్రభాకర్,మేర్గోజు రామచంద్రం,తదితరులు పాల్గొన్నారు.ఇ

# ప్రజలు సహకరించాలి....



మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా : రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11 వ డివిజన్ వరదయ్య నగర్ లో పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల ఖమ్మం పరిశుభ్రమైన ఖమ్మం నగరం తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి బుధవారం ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 11వ డివిజన్ వరదయ్య నగర్ లో నిర్వహించిన ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి వానలు రాక ముందే కార్పోరేషన్ అధికారులు ప్రత్యేక చొరవతో కాల్వలో మురుగు నీరు నిల్వ ఉండకుండా, ఎక్కడా చెత్త పేరుకొని పోకుండా, దుర్గంధం రాకుండా 100 రోజుల ప్రణాళిక సిద్ధం చేసుకుని గత 20 రోజులుగా ప్రతి డివిజన్ లో ప్రజల సహకారంతో ముందుకు సాగుతున్నారని అన్నారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను రోజూ సేకరిస్తున్నట్లు, రోడ్లు, డ్రెయిన్ లలో చెత్త వేయవద్దని అన్నారు. పరిశుభ్రమైన ఖమ్మం తయారు చేసేందుకు కార్పొరేషన్ చేసే కృషికి ప్రజలు సహకరించాలని మంత్రి కోరారు. మన నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే మనకు, మన పిల్లలకు మంచి ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ,లి 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ప్రతి డివిజన్ లో ఉన్న డ్రెయిన్లను శుభ్రం చేయడం, పెద్ద ఎత్తున మొక్కలు నాటడం, పిచ్చి మొక్కల తొలగింపు వంటి కార్యక్రమాలను చేపట్టామని అన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి 11వ డివిజన్ లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని, రోడ్లను, డ్రెయిన్ లను శుభ్రం చేస్తున్నట్లు తెలిపారు. 20 రోజుల క్రితం వర్షాకాలంలో పారిశుద్ధ్య నిర్వహణకు వంద రోజుల స్పెషల్ డ్రైవ్ చేపట్టామని అన్నారు. అంతకుముందు మంత్రి వరదయ్య నగర్ లో మొక్కను నాటారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా, పబ్లిక్ హెల్త్ ఇఇ వి. రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో నోట్ బుక్స్ పంపిణీ




నేరేడుచర్ల (మన ప్రజాప్రతినిధి దినపత్రిక ) :పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఇప్పటివరకు నూతనంగా చేరిన 30 మంది 6 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు తెలుగు హిందీ ఆంగ్లము చేతి వ్రాత పుస్తకములు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డా. కేతిరెడ్డి శ్రావణి దంపతుల సౌజన్యంతో రూ.3000/ లు వెచ్చించి విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుదలకు దోహదపడు చేతివ్రాత పుస్తకాలను డా.శ్రావణి దంపతులు క్లబ్ ఆధ్వర్యంలో అందించడం అభినందనీయమని విద్యార్థులు తెలుగు హిందీ ఆంగ్లం మూడు భాషల్లో ధారాళంగా చదవడం, చక్కగా రాయగలిగేందుకు చేతివ్రాత పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయనీ అందుకై పాఠశాలలో చదవడం రాయడంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ విధంగా దాతల సహకారంతో విద్యార్థులకు అందిస్తున్నామని, దీనికై సహకరిస్తున్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, పురుషోత్తం రెడ్డి, చిలకరాజు శ్రీను ఉపాధ్యాయని ఉపాధ్యాయులు పి వీరబాబు ఎం సైదులు ఎం జానకిరాములు శౌరి వెంకటేశ్వరరావు అన్నపూర్ణ నరసింహ రావు మాధవి ఎం భానుమతి ఎం నాగమణి వై జానయ్య కె వెంకటరెడ్డి బికోజి బాలు ఎన్ వెంకటేశ్వర్లు టి రామమూర్తి బికోజి ఎం బాలు ఎం యాదగిరి కే శ్రీనివాస్ రెడ్డి కే శ్రీనివాసరావు లాల్ సాహెబ్ సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

# పాలకీడు లో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



పాలకీడు//మనప్రజాప్రతినిధి : మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం జులై 7న జరిగే జెండా పండుగ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దెలు కట్టి జెండా ఎగిరేసి ఐక్యతగా పోరాడదామని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజమూరి మల్లయ్య మాదిగ అన్నారు బుధవారం నాడు గుండెబోయిన గూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశానికి అధ్యక్షుడిగా ముళ్ళ జాను మరియు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కమిటీ సభ్యుడు ఇంజ మూరి మల్లయ్య హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాయకులంతా ఐక్యతగా ఉండి పోరాడాలని, రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రతినిధులుగా అన్ని స్థానాలన్నీ దక్కించుకోవాలని ఆయన అన్నారు. అనంతరం గుండెబోయిన గూడెం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా అమరారపు సైదులు మాదిగ ఉపాధ్యక్షుడిగా మామిడి సైదులు మాదిగ ప్రధాన కార్యదర్శిగా ముళ్ళ గురువయ్య మాదిగ కార్యదర్శిగా ముళ్ళ ముళ్ళ అధికార ప్రతినిధిగా ముళ్ళ సైదులు మాదిగ కార్యవర్గ సభ్యులుగా 11 మంది ఎన్నుకోగా ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ముళ్ల జాను మాదిగ అధ్యక్షతన జరిగినది

# పోలీస్ స్టేషన్ లో మొక్కలు నాటిన సిపిఅనురాధ



మనప్రజాప్రతినిధి//సిద్దిపేట జిల్లా:బాధితులకు పోలీసులు అండగా ఉంటూ న్యాయం చేస్తా రనే నమ్మకం భరోసా కలిగించే విధంగా ప్రవర్తించాలి:కుకునూరు పల్లి పోలీస్ స్టేషన్ ను సందర్శించిన సిపి మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ బుధవారం పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ సెంటర్ సందర్శించి రికార్డులను పరిశీలించి, మొక్కలు నాటారు.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలు, నిర్వహిస్తున్న పనితీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయని తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో భౌగోళిక పరిస్థితులు, ముఖ్యమైన ప్రదేశాలు, ఈ ప్రాంతంలోని మావోయిస్టుల, వారి కుటుంబ వివరాలు, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయి, వాటిని ఏ విధంగా నియంత్రణ చేయాలనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో వివరాలను అడిగి తెలుసుకుని జాప్యం చేయకుండా పరిశీలించాలన్నారు. బాధితులకు పోలీస్ అండగా ఉంటూ సత్వర న్యాయం చేస్తా రనే నమ్మకం భరోసాకలిగించే విధంగా ప్రవర్తించాలన్నారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతముత్తంగా ఉంటూ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు. లా అండ్ ఆర్డర్ సమస్యలపై, పెండింగ్లో ఉన్న కేసుల వివరాలు తెలుసుకుని త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహిస్తూ నేరాలను నియంత్రణ చేయాలని ఆదేశించారు. ఇసుక, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీబీ నర్సింహులు, తొగుట సీఐ లతీఫ్, కుక్కునూరు పల్లి ఎస్సై శ్రీనివాస్, బేగంపేట ఎస్సై మైపాల్ రెడ్డి, తొగుట ఎస్సై రవికాంత్ రావు, సిసిఆర్బి ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ఇన్స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, కోర్టు మానిటర్ ఎస్సై రాకేష్, ఏ ఎస్ ఐ లు జగదీశ్వర్, మధుసూదన్, సువర్ణ, ప్రేమ్ రాజ్, హయూబు ఖాన్, పోలీస్ స్టేషన్లో సిబ్బంది, సిసి నితిన్ రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ సందర్శించిన జిల్లా ఎస్పీ శ్రీ నివాసరావు

మనప్రజాప్రతినిది//చేగుంట జూన్ 25: చేగుంట పట్టణ కేంద్రంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు సందర్శించారు , వారికి చేగుంట ఎస్సై శ్రీ చైతన్య కుమార్ రెడ్డి పూల బొకేతో స్వాగతం పలికారు, అనంతరం పోలీస్ స్టేషన్లో ఉన్న పలు రికార్డులను, తనిఖీ చేసి సంతోషం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రామయంపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ రాజా గౌడ్, చేగుంట ఎస్ ఐ శ్రీ చైతన్య కుమార్ రెడ్డి, ఎస్ ఐ 2 బిక్య నాయక్, ఏ ఎస్ ఐ, సమీయుద్దీన్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.



# గీత దాటితే వేటు తప్పదు



గుంటూరు, చేబ్రోలు జూన్ 25 (మనప్రజాప్రతినిధి) : –తాసిల్దార్ కె.శ్రీనివాస్ శర్మ ప్రజా, పంపిణీలో అవకతవకలకు పాల్పడితే రేషన్ డీలర్ల పై కఠిన చర్యలు ఉంటాయని. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి నిబంధనలకు లోబడి పారదర్శకంగా నిత్యవసరాల పంపిణీ జరగాలని చేబ్రోలు తాసిల్దార్ కె.శ్రీనివాస శర్మ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా, చేబ్రోలు పరిషత్ కార్యాలయంలో మండలంలోని చౌక ధరల దుకాణాల డీలర్లతో అధికారులు మాసంతర సమావేశం బుధవారం జరిగింది. ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ రేషన్ డీలర్లు తమ పరిధిలోని 65 సంవత్సరాల వయసు పైబడిన వృద్ధ,కార్డుదారులకు ప్రతి నెల 26 నుండి 30వ తేదీ వరకు నిత్యవసరాల సరుకులు వారి ఇంటి వద్దకే వెళ్లి ఇవ్వాలని ఆదేశించారు. విధిగా ప్రతి నెల 1వ తేదీ నుండి 15వ తేదీ వరకు కార్డుదారులకు చౌక ధరల దుకాణాల నుండి రేషన్ పంపిణీ జరగాలని పేర్కొన్నారు. రేషన్ షాపులో స్టాక్ బోర్డు, లైసెన్సు తప్పనిసరిగా ఉండాలని ఈ మేరకు అధికారుల ఆకస్మిక తనిఖీలు ఉంటాయని వెల్లడించారు. ఈ కె వై.సి కానీ కార్డుదారులు ఇంకా ఎవరైనా ఉంటే చేయించాలని సూచించారు. అధికారుల తనిఖీలలో అక్రమాలు వెలుగు చూస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ బి. శ్రీనివాసరావు, సి. ఎస్. డి. టి. వెంకటరావు పాల్గొన్నారు.

# టిబి రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలి




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా: స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ ఖమ్మం టిబి రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా బుధవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని ఒకటో డివిజన్ కైకొండాయిగూడెంలో ఖమ్మం గ్రానైట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత మెగా హెల్త్ క్యాంపు ను అదనపు కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, భారత ప్రభుత్వం 2025





నాటికి దేశాన్ని టి.బి. రహితంగా మార్చాలనే లక్ష్యంతో "టి.బి. ముక్త్ భారత్ అభియాన్" ప్రారంభించిందన్నారు. ఈ అభియాన్‌లో భాగంగా ప్రతి టి.బి. బాధితుడిని గుర్తించి, వారికి సరైన వైద్యం, పోషకాహారం, మద్దతు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రభుత్వం టి.బి. రోగుల కోసం "నిక్షయ్ పోషణ యోజన" పేరిట నెలకు 500 రూపాయల పోషకాహార భత్యాన్ని అందిస్తోందని, అలాగే అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో ఉచితంగా పరీక్షలు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. "నిక్షయ్ పోర్టల్" ద్వారా టి.బి. రోగుల రిజిస్ట్రేషన్, ఫాలో అప్ నిర్వహించబడుతోందని అదనపు కలెక్టర్ తెలిపారు.టి.బి. వ్యాధి నివారణకు సమాజం కూడా భాగస్వామ్యం కావాలని, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్ష చేయించుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. టి.బి. బాధితులను వివక్షతో చూడకూడదని, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో మద్దతు ఇవ్వాలని, వారు మందులు పూర్తిగా తీసుకునేలా చేయడం అత్యంత అవసరమని అన్నారు.టి.బి. పూర్తిగా నయమయ్యే వ్యాధని, దీనికి సరైన సమయంలో గుర్తింపు, నిరంతర వైద్యం అవసరమని, మనం ప్రతి ఒక్కరం జాగ్రత్తగా ఉండటం ద్వారా టి.బి. వ్యాధిని నివారించగలమని అదనపు కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, గ్రానైట్ అసోసియేషన్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ నియోజవర్గంలో రెచ్చిపోతున్న మైనింగ్ మాఫియా





**-ఎన్ సి ఆల్ మైనింగ్ విధ్వంసం నేలమట్టం అవుతున్న ఇల్లులు**
**-భారీ బ్లాస్టింగ్లతో ఇండ్లకు పగుళ్లు వస్తూ కూలిపోతున్నాయంటూ గుండ్లపల్లి గ్రామ ప్రజలు ఆందోళన...**
**-డెప్తుకు మించి బ్లాస్టింగ్ పెడుతున్నారంటూ ఆందోళన..**



మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా మఠంపల్లి :మఠంపల్లి మండలంలోని గుండ్లపల్లి గ్రామానికి కూత వేటు దూరంలో పాత గుండ్లపల్లి కాలనీ ఉంది. నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ కి సంబంధించిన మైనింగ్ వలన గ్రామంలోని ఇండ్లపై ఉన్న రేకులకు సిమెంటు ఇటుకలకు పగుళ్లు బేస్ మట్టాలలు క్రాక్ కులకు గురవుతున్నాయంటూ గుండ్లపల్లి గ్రామ ప్రజలు నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీ మైనింగ్ లో ధర్నాకు దిగారు. గతంలో కూడా ధర్నాకు దిగితే స్టేషన్కు పిలిపించి మాట్లాడారు తప్ప ఎన్ సి ఆల్ యజమాని నుంచి ఎటువంటి స్పందన లేదు.ఇక్కడ మైనింగ్ లో జరుగుతున్న బ్లాస్టింగ్ వల్ల పెద్ద పెద్దలు శబ్దాలు వచ్చి గుండె వ్యాధులకు సంబంధించిన రోగులు భయాందోళనకు గురవుతున్నారు. మైనింగ్ నుంచి వచ్చే బూడిద వల్ల గ్రామంలోని ప్రజలు చర్మవ్యాధులు మరియు ఇతర వ్యాధులతో ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ ప్రజలు అనేక రకాలుగా వ్యాధుల బారిన పడుతుంటే సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం వారి తీరును మార్చుకోవడం లేదు. ఎన్సిఎల్ యాజమాన్యానికి ఎన్నిసార్లు తమ బాధను మొరపెట్టుకున్నా ఫ్యాక్టరీ వారు మాత్రం మీ గ్రామానికి వచ్చి మాట్లాడి మీకు న్యాయం చేస్తామని చెప్పటం జరుగుతుంది. తప్ప మాకు ఎటువంటి న్యాయం జరగడం లేదంటూ గ్రామ ప్రజలు విసిగిపోయారు.మా ఇల్లులు ఆగమైతున్నాయి అని ఎన్ని సార్లు చెప్పిన కూడా సిమెంట్ పరిశ్రమ యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన లేదు ఇంత జరుగుతున్న సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం మాత్రం తమకు ఏమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. గ్రామ ప్రజలు తమ ఆస్తులను ఆరోగ్యాలను అనేక రకాలుగా నష్టపోతున్నామని తీవ్ర ఇబ్బంది పడుతున్న కూడా సిమెంట్ యాజమాన్యం నుంచి పిలుపు శూన్యంగా మారింది.

# హుజూర్ నగర్ లో అక్రమ సెల్ టవర్,ప్రజల ఆందోళన





మనప్రజాప్రతినిధి//సూర్యాపేట జిల్లా:అక్రమ సెల్ టవర్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలి ధర్నా నిర్వహించిన తిలక్ నగర్ వాసులు సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్సీ ఎస్టీ నివసించే గృహాల మధ్యన తిలక్ నగర్ లో మంగళవారం కోల్లపూడి దయాకర్ దగ్గుపాటి బాబురావు అలవాల నరేష్ కోల్లపూడి శ్రీనాథ్ మామిడి వసంత్ ఆధ్వర్యంలో బైపాస్ రోడ్డున ధర్నా నిర్వహించారు హుజూర్ నగర్ పట్టణంలో తిలక్ నగర్ నందు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం చేపడుతున్న ఎయిర్టెల్ సెల్ టవర్ ను నిలిపివేయాలని కోరారు.కొత్తగా నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ తో గుండె జబ్బులు వార్డు లోని ప్రజలు చర్మ వ్యాధులు మరియు ఇతర వ్యాధులతో తీవ్ర అనారోగ్యాల బారిన పడతారని అన్నారు. గతంలో జిల్లా అదనపు కలెక్టర్ కు ప్రజావాణిలో దరఖాస్తు ఇచ్చామని.వాటిని ఏమి పట్టించుకోకుండా రాత్రికి రాత్రి పనులు చేస్తూ అక్రమ నిర్మాణం చేపడుతున్న సెల్ టవర్ యాజమాన్యంపై పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తిలక్ నగర్ కాలనీవాసులు, పెద్ద ఎత్తున వచ్చి బాధితులు జరిగింది కోల్లపూడి దయాకర్.దగ్గుపాటి బాబురావు, అలవాల నరేష్. కోల్లపూడి చంటి, శ్రీనాథ్ మామిడి వసంత్ కుమార్, అలవాల ఉపేందర్,జగన్ శ్రీకాంత్ రాతికింది వీరబాబు, వినోదు శ్రీకాంత్,ఎంకమ్మ,నరసమ్మ, మమత కర్ణమ్మ సుజాత రాణి శవలమ్మ,లింగమ్మ,మరియమ్మ, రిచ్చా, అన్నమ్మ,బెంజి,రత్తమ్మ పద్మమ్మ,ఇశ్రాయేలు, ఇమ్మానియేల్, తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టుల సమస్యలు

మనప్రజాప్రతినిధి//హైదరాబాద్ జూన్ 25 :–చిన్న పత్రికల సమస్యలు తక్షణం పరిష్కరించండి –కమీషనర్ ప్రియాంక కు టిఎస్ జెయు వినతి జర్నలిస్టులపై దాడులను నివారణ కోసం జర్నలిస్టుల దాడుల నివారణ కమిటీలను ఏర్పాటు చేయాలని కొరుతూ తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్ డిపార్ట్ మెంట్ (ఐ అండ్ పిఆర్) కమీషనర్ ప్రియాంకను కలసి వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టిఎస్ జెయు) రాష్ట్ర అధ్యక్షులు నారగౌని పురుషోత్తం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా ఎన్ యుజె(ఐ) జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్, రాష్ట్ర కోశాధికారి పాపని నాగరాజు, రాష్ట్ర నాయకులు ముత్యం ముఖేష్ గౌడ్, అశోక్ లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరించాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించే విషయంలో ప్రభుత్వమే స్వయంగా జర్నలిస్టుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. అనేక సంవత్సరాలుగా చిన్న పత్రికలో ఎంప్యానల్ మెంట్ జరగకపోవడం వల్ల చిన్న పత్రికల యజమానులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే చిన్న పత్రికలను ఎంప్యానల్ మెంట్ చేయాలని, అదేవిధంగా ఏబిసిడి వర్గీకరణను తొలగించాలని వారు కోరారు. చిన్న పత్రికలతో పాటు మీడియాకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రెస్ అండ్ మీడియా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వారు కోరారు. జర్నలిస్టుల ఆరోగ్య సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని వారు కోరారు.

# విశ్వకర్మ సంఘం ఎన్నికలకు సర్వం సిద్ధం

మనప్రజాప్రతినిధి//సికింద్రాబాద్:సికింద్రాబాద్, కుండలు బజార్ స్థానిక విశ్వకర్మ సంఘం అధ్యక్ష ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. ఈ నెల 28న పోలింగ్ జరగనుంది. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలంగాణ రాష్ట్ర స్వర్ణకార అధ్యక్షులు రాఘవ చారి తెలిపారు. ఈ ఎన్నికలు కమిషనర్ ఆధ్వర్యంలో పారదర్శకంగా జరుగుతాయని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సహాయ అధికారిగా కేసరి శ్రీకాంత్, ఎన్నికల కన్వీనర్‌గా కడియాల శ్రీనివాస్ చారి వ్యవహరిస్తారు. ఓటు వేయడానికి వచ్చే సభ్యులు తప్పనిసరిగా తమ సభ్యత్వ రసీదుతో పాటు ఆధార్ కార్డును కూడా వెంట తెచ్చుకోవాలని రాఘవ చారి స్పష్టం చేశారు. ఒకవేళ సభ్యత్వ రసీదు అందుబాటులో లేకపోతే, ఆధార్ కార్డు ఒక్కటి ఉన్నా ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని ఆయన తెలియజేశారు. అయితే, ఆధార్ కార్డు లేకుండా ఎవరికీ ఓటు వేసే అవకాశం ఉండదని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల అధికారి నిర్ణయమే తుది నిర్ణయమని కూడా ఆయన తెలిపారు.పోలింగ్ కేంద్రం: లలితా సదన్, సంఘ భవనం వెనుక, పాట్ మార్కెట్ వద్ద ఎన్నికలు నిర్వహించబడతాయి.

